క్లుప్తంగా

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



మరిపెడ రూరల్: ప్రజాసంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలం వీరారం, దంట్లకుంటతండా, బాల్యతండా గ్రామాల్లో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఏడో రోజు శనివారం చేపట్టిన పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా వీరారం, దంట్లకుంటతండ, బాల్యతండా గ్రామ పంచాయతీలలో కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాన, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద, గుగులోతు వెంకన్న, తాళ్లపల్లి శ్రీనివాస్, జర్పుల కాలునాయక్, పాల్గొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజనుల ఆరాధ్యదైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద భోగ్‌బండారో కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్, గుడిపూడి నవీన్ ప్రత్యేక పూజలు చేశారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి



మహబూబాబాద్ రూరల్: గుడిసెవాసులపై ప్రభుత్వం నిర్బంధం వెంటనే ఆపాలని, అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం బస్సుయాత్ర జరుగనున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని జంగిలిగొండ, అమనగల్, ఇస్లావత్ తండా గ్రామాల్లో శుక్రవారం కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చేపూరి గణేష్, ఉప్పల మల్లయ్య పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి



తొర్రూరు: బీజేపీ పటిష్టతకు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య అన్నారు. శనివారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పెదగాని సోమయ్య ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సోమయ్యను బండి సంజయ్ అభినందించారు.

ఉపాధ్యాయుడు ఉన్నా.. విద్యార్థులు సున్న



చిన్నగూడూరు: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట కార్యక్రమాలు చేపడుతూ ఉంటే అందుకు విరుద్ధంగా మంగోరిగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు గారుస్తుంది. ఉపాధ్యాయుడిని వివరణ కోరగా.. పాఠశాలలో మొత్తం 30 మంది ఉండగా అందులో 15 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పాఠశాల సమయం 11 గంటల 40 నిమిషాల సమయంలో ఒక్క విద్యార్థి లేకపోవడం గమనార్హం. పాఠశాలకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండటం వలన తమ పిల్లలకు చదువు చెప్పేవారు లేరని స్థానికులు ఆరోపిస్తున్నారు.

గిట్టుబాటు ధర పెంచాలి

తొర్రూరు: అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ఆయిల్‌పామ్ పంటకు గిట్టుబాటు ధర పెంచాలని ఎంపీపీ, ఆయిల్‌పామ్ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పాటి చిన్న అంజయ్య కోరారు. శనివారం హైదరాబాద్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి వచ్చిన కేంద్ర మంత్రి నరేందర్‌సింగ్ తోమర్‌ను ఆయిల్‌పామ్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎంపీపీ అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

జయప్రదం చేయండి

గార్ల: మహబూబాబాద్‌లో నేడు ప్రారంభమయ్యే బస్సుజాత సభను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బుద్దారం పంచాయతీలో బస్సుజాతను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార నాయకులు గిరిప్రసాద్, ఉపసర్పంచ్ లోకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే గిరిజన సంక్షేమం

డోర్నకల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని ఎంపీపీ దరంసోత్ బాలునాయక్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజనోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లబండతండా, బొడ్రాయితండాతో పాటు పలు గిరిజన గ్రామ పంచాయతీలలో శనివారం భోగ్‌బండారో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ గమ్మిరాజు, గుగులోత్ శ్రీను, నాయకులు తేజావత్ రాజునాయక్ పాల్గొన్నారు.

కురవి: మండలంలోని సూదనపల్లి శివారు బీబీనాయక్ తండాలో శనివారం సర్పంచ్ బోడ శ్రీను ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పంచాయతీకి కొత్త భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య బుజ్జి రవి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గార్ల: గార్ల మేజర్ గ్రామ పంచాయతీలోని గండితండా గ్రామంలో గిరిజన దినోత్సవం సభలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్ మహేశ్వరరావు, కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలో గిరిజనోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు అజీమ్, సరిత, మండల సోషల్ మీడియా అధ్యక్షులు బాధావత్ సురేష్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కొత్తగూడ: మండల వ్యాప్తంగా గిరిజను సంప్రదాయ నృత్యాలతో భోగ్‌బండారోకు పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఇస్లావత్ తండా, సాదుతండా గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మణ్, భూక్య వినోదరమేష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి భోగ్ బండారో జరిపారు.



డోర్నకల్: భోగ్‌బండార్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ

కేసముద్రం: మండలంలోని భవానిగడ్డతండాజీపీ, బోడమంచ్యాతండా జీపీల్లో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ పాల్గొని అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినిదుర్గేష్, సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలో తూర్పుతండా, బీరిశెట్టిగూడెం, వాల్యతండాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఒలాద్రి ఉమామల్లారెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి భోగ్ బండారో వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం గిజనులను శాలువాతో సన్మానించారు. మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, సర్పంచ్ సోమ్లా నాయక్, ఎంపీఓ అప్సర్‌పాషా పాల్గొన్నారు.

పెద్దవంగర: మండలంలోని పడమటి తండాలో చేపట్టిన గిరిజన ఉత్సవాల్లో సర్పంచ్ పటేల్ నాయక్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: సాదుతండాలో..



కొత్తగూడ: మొండ్రాయిగూడెంలో..



మరిపెడ రూరల్: వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు



కేసముద్రం: అన్నదానం చేస్తున్న సీతామహాలక్ష్మీ

తొర్రూరు రూరల్: గిరిజన తండాలు, గిరిజనుల అభివృద్ధే సీఎం కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని పలు తండాల్లో గిరిజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మండల కోఆప్షన్ సభ్యుడు అంకూస్, గిరిజన సమన్వయ కమిటీ చైర్మన్ ధారావత్ జైసింగ్, మంత్రి పీఏ బోడ భాస్కర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మండలంలోని తండధర్మారం రెవెన్యూ పరిధిలోని లచ్చతండాలో గిరిజనుల ఆరాధ్యదైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ గారి భోగ్ బండారో కార్యక్రమాన్ని సర్పంచ్ బిక్కునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, సర్పంచ్ బిక్కు నాయక్, కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.



గార్ల: కొమురం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్

నెల్లికుదురు: మండలంలోని వివిధ గిరిజన గ్రామాలల్లో ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నాయకులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

మహబూబాబాద్ అర్బన్: అంతర్జాతీయ ఒలంపిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21న ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఒలంపిక్‌డే రన్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లాలోని అన్ని క్రీడల సంఘాలు నిర్వహణ కమిటీ బానోత్ చాంప్లానాయక్, కల్లూరి ప్రభాకర్‌రావు తెలిపారు. ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నామని విద్యార్థులు, వివిధ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘాల బాధ్యులు మద్ది వెంకట్ రెడ్డి, పుష్పాల సంజీవరావు, పూనెం పుష్పలీలా, కుమారస్వామి పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, 5 జోన్ వార్డుల్లో ఏడాది కావస్తున్నా అసంపూర్తిగా మధ్యలోనే మిషన్ భగీరథ పనులను వదిలేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, 22వ వార్డు కౌన్సిలర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మిషన్‌భగీరథ సబ్ కార్యాలయం ఎదుట 22వ వార్డు కౌన్సిలర్ బి.అజయ్‌సారథిరెడ్డి శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింకుంట్ల వెంకన్న, సభ్యులు వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

విత్తనాలషాపు తనిఖీ

బయ్యారం: మండలకేంద్రంలోని విత్తనాల షాపులను మండల వ్యవసాయాధికారి రాంజీ శనివారం తనిఖీ చేశారు. అనంతరం డీలర్లతో మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాలు విక్రయించినప్పుడు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు.

‘భూకబ్జాలు ఆగాలంటే కాంగ్రెస్ రావాలి’

నెల్లికుదురు: రైతులకు మేలు జరగాలన్నా, అధికార పార్టీ నాయకుల భూకబ్జాలు ఆగాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని టీపీసీసీ ఆదివాసీ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి రైతుల భూములు రైతుల చేతుల్లో లేవన్నారు. అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు తెగబడ్డారని అన్నారు. ధరణి పోర్టల్‌తో అధికార పార్టీలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రులు, వారి అనుచరులే బాగుపడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను ఎత్తివేస్తామన్నారు. భూకబ్జాలకు పాల్పడిన ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు ముఖ్యమంత్రితోపాటు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులను కూడా వదలకుండా విచార చేపట్టి అందరిని జైలుకు పంపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల గుట్టయ్య, జెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రతాప్‌రెడ్డి, వెంకట్ నాయక్, మహేందర్, పూర్ణచందర్, శ్రీను, యాకయ్య, మల్లేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్

‘ఉపా’ చట్టం కేసులు ఎత్తివేయాలి



నెహ్రూసెంటర్: నిరసన తెలుపుతున్న నాయకులు

నెహ్రూసెంటర్: ప్రొఫెసర్ హరగోపాల్, ప్రజానాయకులు, మేధావులపై పెట్టిన ఉపా (అక్రమ రాజద్రోహం) చట్టం కేసులను ఎత్తివేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ సబ్‌డివిజన్ ఆధ్వర్యంలో నోటికి నల్లరిబ్బన్లు కట్టుకుని శనివారం ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో హలావత్ లింగ్యా, పాపయ్య, జబ్బార్, రజిత, ఐలయ్య, యాకయ్య, కృష్ణ, చంద్రమౌళి పాల్గొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్, పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్యతోపాటు 152 మందిపై పెట్టిన ఉపా చట్టం కేసులను వెంటనే ఎత్తివేయాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకేపద్మ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గుజ్జు దేవేందర్ అన్నారు.

గార్ల: ప్రజాస్వామ్యవాదులు పౌరహక్కుల కార్యకర్తలపై పాశవిక నిర్బంధాన్ని ప్రయోగించడంలో ప్రధాని మోదీతో సీఎం కేసీఆర్ పోటీ పడుతున్నారని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మండిపడ్డారు. ఉపా కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మద్దివంచ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గౌని భద్రయ్య, సర్పంచ్ కుసిని బాబూరావు, ఎం రంగారావు, శ్రీరాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలి

బయ్యారం: ఉద్యమ నాయకులపై పాలకులు పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని న్యూడెమోక్రసీకి చెందిన ఇరువర్గాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ(యతీంద్రకుమార్ వర్గం) సబ్‌డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, చంద్రన్నవర్గం సబ్ డివిజన్ నాయకులు ఉప్పలయ్య పాల్గొన్నారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

గూడూరు: ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీశైలం డిమాండ్ చేశారు.

కేసముద్రం: ప్రజాసంఘాల నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజనోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చోక్ల తండా, దామ్య తండా గ్రామాల్లో శనివారం నిర్వహించిన బోగ్‌బండారో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శ్రీసంత్ సేవలాల్ మహారాజ్‌కి పూజలు చేశారు. అనంతరం చోక్ల తండా గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో, దామ్య తండాలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన జీపీ భవన నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మౌనిక, జెడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, సర్పంచులు గుగులోత్ ప్రియాంక, బానోత్ మీరాదాము నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం

గార్ల: గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. శనివారం మండలంలోని చిన్నబంజర గ్రామంలో నూతన పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. స్థలదాతలు బానోత్ మంగా, బి.కాలు, బి.బాలులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ షాబాలునాయక్, ఎంపీపీ శివాజీచౌహాన్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, రాధాకృష్ణ, సర్పంచ్ మోతీలాల్, ఎస్సై బానోత్ వెంకన్న, డీఎల్‌పీఓ గంగాభవాని, ఎంపీడీఓ రవీందర్, ఉపసర్పంచ్ రుక్మిణీ పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: చోక్లాతండాలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

బయ్యారంలో..

బయ్యారం: మండలంలో నూతనంగా ఏర్పడిన పలు గ్రామపంచాయతీల భవన నిర్మాణాలకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు వేర్వేరుగా శంకుస్థాపనలు నిర్వహించారు. చర్లపల్లి, అల్లిగూడెం పంచాయతీలకు ఎమ్మెల్యే, మొట్లతిమ్మాపురం, గురిమెళ్ల పంచాయతీలకు జెడ్పీ చైర్‌పర్సన్ శంకుస్థాపనలు చేశారు. అల్లిగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిని దానం చేసిన అల్లిగూడెంకు చెందిన మేకపోతుల నాగేశ్వరరావును ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో డీపీఓ నర్మద, తహసీల్దార్ రమేష్, ఎంపీపీ మౌనిక, వైస్ ఎంపీపీ గణేష్, సర్పంచులు వి.స్వరూప, సుభద్ర, బి.స్వరూప, అనసూర్య, ఎంపీటీసీలు కవిత, మోహన్‌జీ, ఎంపీడీఓ చలపతిరావు, ఎంపీఓ వెంకటరమణ, పాల్గొన్నారు.



గార్ల: చిన్నబంజరలో జీపీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ



బయ్యారం: గురిమెళ్లలో శిలాఫలకంను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

సంక్షిప్త సమాచారం

బీఎస్పీ మండల కార్యదర్శిగా సుధాకర్



బయ్యారం: బీఎస్పీ మండల కార్యదర్శిగా మండలంలోని చింతోనిగుంపు గ్రామానికి చెందిన జోగా సుధాకర్‌ను నియమిస్తూ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రతాప్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

గార్ల: గార్ల పెద్దచెరువు నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న జేసీబీని శనివారం రెవెన్యూ అధికారులు పట్టుకొని భద్రత నిమిత్తం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా గార్ల ఎఫ్ఏసీ తహసీల్దార్ జె.వీరన్న మాట్లాడుతూ.. చెరువులు, కుంటల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆట వస్తువుల పంపిణీ

తొర్రూరు: ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి అధ్యక్షురాలు వజినెపల్లి దీప ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ రేగూరి వెంకన్న, ప్రతినిధులు చంద్రగిరి ప్రసాద్, ప్రతాపని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా జనార్దన్



మరిపెడ రూరల్: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మరిపెడ మున్సిపాలిటీకి చెందిన గంగాధర్ జనార్దన్‌ను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్‌రావు తెలపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు శనివారం అందజేశారు.

గడ్డివాము దగ్ధం

చిన్నగూడూరు: అగ్నికి ఆహుతై గడ్డివాము దగ్ధమైన సంఘటన మండల కేంద్రం శివారు శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు పిల్లి వీరన్న తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు చేను వద్ద చెత్తకు నిప్పు పెట్టడంతో వీచిన గాలికి ముడెకరాల గడ్డివాము దగ్ధమై, బోరు పైపులు కాలిపోయాయని తెలిపాడు. రూ.70 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు.

గడువు పొడిగించాలి

డోర్నకల్: బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుకు గడువు పొడిగించాలని పూసల సంఘం రాష్ట్ర నాయకులు నలబోలు శ్రీనివాస్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీలకు లక్ష రూపాయల రుణం కోసం కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో దరఖాస్తుదారులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. చివరి తేదీని పొడిగించాలని శ్రీనివాస్ కోరారు.

నర్సింహులపేటలో దొంగల భయం

నర్సింహులపేట: మండల కేంద్రంలో దొంగల భయంతో ప్రజలు భయపడుతున్నారు. తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి రాత్రి వేలల్లో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంట్లో చోరబడి, బీరువాలను పగలగొట్టి వస్తువులను ఎత్తుకెళ్తున్నారు. మండల కేంద్రంలో నాలుగు రోజుల్లో వరుసగా తాళాలు వేసిన మూడు ఇళ్లలో దొంగలు పడి బీరువాలను పగలగొట్టారు. దొంగలు బీభత్సం తెలియగానే నర్సింహులపేట ప్రజలు భయపడుతున్నారు. గ్రామంలో పెట్రోలింగ్ పెంచాలని కొరుతున్నారు.

పొక్లెయినర్ దగ్ధం



డోర్నకల్: మండలంలోని తొడేళ్ల గూడెం గ్రామ సమీపంలో శనివారం ప్రమాదవశాత్తు పొక్లెయినర్ దగ్ధమైంది. గ్రామ సమీపంలో లక్కా వీరన్నకు చెందిన వ్యవసాయ భూమిలో రాళ్లను తొలగించే పనులు నిర్వహిస్తున్న ప్రొక్లెయినర్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడం పూర్తిగా దగ్ధమైంది. ఖమ్మం జిల్లా ఎదురుచర్లకు చెందిన తాళ్ల దుర్గాశంకర్ తన పొక్లెయినర్‌తో వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా నిప్పంటుకుని దగ్ధమైంది.

రుణమాఫీ చేయాలని వినతి



నెల్లికుదురు: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు


నెల్లికుదురు: కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులకు బ్యాంకులో ఉన్న రుణం మొత్తం మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యోగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు గౌడ్, బాబు గౌడ్ పాల్గొన్నారు.

డోర్నకల్: రైతులకు విడతలవారీగా రుణమాఫీ చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న డిమాండ్ చేశారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరుతూ శనివారం తహసీల్దార్ స్వాతిబిందుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బ వెంకటరెడ్డి, ఉప్పనపల్లి శ్రీనివాసరావు, మార్కండేయ, దాసరి మల్లేశం పాల్గొన్నారు.

కురవి: రైతులకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఫీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రాజు, వెంకన్న, రూప్‌లాల్, వీరభద్రం, జానీ పాల్గొన్నారు.

దంతాలపల్లి: రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు.

చెరువుల్లో మట్టి తవ్వకాలను అరికట్టాలి



మరిపెడ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు, నల్లచెరువు, కునాయికుంటల్లో కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్నారని, మట్టి తోలకాన్ని అరికట్టాలని కుమ్మరి సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్‌కు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా చెరువుల మట్టిని ఇటుక బట్టీల వ్యాపారులకు తరలించి ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయలు గండి కొడుతున్నారున్నారు. ఇరిగేషన్ ఈఈకి కూడా వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.